చిరంజీకి పెళ్ళట.

సముద్రానికి ఉప్పెన వచ్చినట్టుగా మా ఆఫీసులోకి ఆ వార్త వచ్చింది.

చిరంజీవికి పెళ్ళట.

చిరంజీవికి పెళ్ళట.

"ఏ వూరమ్మాయి?"

"తెలీదు"

"అసలు పెళ్ళి చేసుకుంటున్నాడా, జోకేనా?"

"నిజం గురూ! వెంకట్రావు చెప్పాడు'

వెంకట్రావు దగ్గరకు జనం పరిగెత్తారు.

"ఏం గురూ! చిరంజీవికి పెళ్ళట నిజమేనా?'

"నిజమేట. సుబ్బారావు చెప్పాడు"

"సుబ్బారావెక్కడ, సుబ్బారావెక్కడ?"

"పట్టుకోండి, పట్టుకోండి"

ఏమిటి ఈ జనం ఆదుర్దా? నాకు చాలా వింతగా అనిపించింది. వీళ్ళ గోల చూస్తుంటే, మనిషన్నవాడికి పెళ్ళవ్వడం అంత విచిత్రమైన విషయమా అనే అనుమానమూ కలిగింది.

నేను కొత్తగా చేరాను ఆ ఆఫీసులో—పదిహేను రోజుల క్రితం.

చిరంజీవి నాకు తెలుసు. తెలుసూ అంటే నేను ఈ ఆఫీసులో చేరిం తరువాతనే. వసరిత్యా ఫైళ్ళతో కలుస్తూంటాం. కుర్రవాడు బాగుంటాడు. బీకాం చదినాడు పర్మినెంటు ఉద్యోగం.

అలాంటప్పుడు అతగాడికి పెళ్ళవటంలో గొప్ప గాని ఆశ్చర్యం కాని నాకు అర్థంకాలేదు. ఆ మాటే ఒకటి సూత్రం నిజం అతడికి పాతికేళ్ళు దాటి ఉంటాయనేది ఖాయం.

మా సెక్షన్‌లో మా కొలీగ్‌ను అడిగాను.

"ఏమిటి అండి పెళ్ళి అంటే అందరూ అంతగా ఆశ్చర్య పోతున్నారు?" అని.

అతడు పెద్దగా నవ్వేశాడు, "అది అంతే గురూ! ఆశ్చర్య పోవలసిన విషయమే. ఎంతమంది అమ్మాయిలను పెళ్ళి చూపులంటూ చూశాడో లెక్క లేదు."

ఒక గుంపు మా సెక్షన్‌లోకి వచ్చింది.

"అరేయ్ సూర్యారావ్, సుందర్రావ్, సుబ్బారావ్! చిరంజీవి పెళ్ళట. అందరికీ ఒకసారి చెప్పేసి ఒకేసారి పరుగెత్తుకు వెళ్ళిపోయారు.

పాపం! చిరంజీవిని వాళ్ళంతా ఆట పట్టిస్తుంటే నాకు జాలి వేసింది.

మా సెక్షన్‌లో మూర్తి తాపీగా కూర్చుంటూ— "పాపం! ఎట్టకేలకూ చిరంజీవికి పెళ్ళవబోతూంది. ఒక ఇంటివాడు అవబోతున్నాడు!" అన్నాడు బట్ట తల సర్దుకుంటూ.

"ఈసారైనా నిజమేనా?" భాస్కర్ అడిగాడు.

"చూస్తే నిజంగానే ఉన్నట్టుంది. శుభలేఖల కట్ట కూడా పట్టుకొచ్చేడు కదా!" నీరసంగా సుశ్రీ బ్రహ్మచారి వెంకటేశ్వర్లు ఉవాచ.

సూర్యారావు, సుందర్రావు, సుబ్బారావ్ ఏదో జరగరానిదేదో జరుగుతున్నట్టుగా కళ్ళు తెరిచి చూస్తున్నారు.

నేను తలెత్తి, "అతడికేమైనా లోపముందా?" అడిగాను ఆసక్తిగా.

"అదేం లేదు గురుగారూ! నెలకు రెండుసార్లు లీవు పెడతాడు. పెట్టినప్పుడల్లా ఒక అమ్మాయిని చూసొచ్చానంటాడు. అంతా అయిపోయినట్టే గురుగారూ అంటాడు. అని వూరు కుంటాడా? ఊహూ! మళ్ళీ మరో పదిహేను రోజుల్లో మరో



అమ్మాయిని చూడడానికి తయారు. ఇందులో అసలు కిటుకేమిటో అర్థంగాదు. అతడి బాధ ఏగ వాళ్ళకు కూడా నచ్చు వాయినోయ్! నా అనుమానం ఏమిటంటే ఇంతమందిని చూస్తున్నాడా? లేక కలల్లోబలో చూసిన అమ్మాయినే మళ్ళీ చూస్తున్నాడా

అని. ఏదేమైనా కానీయండి—చిరంజీవికి పెళ్ళి కాదు కానీయండి గురూ! మన డిపార్టుమెంటుకే పెద్ద రిలీఫ్." ఆయాసం తీర్చుకునేటందుకా అన్నట్టుగా ఆగాడు.

నాకు నవ్వాగలేదు కాదు. అతడికి పెళ్ళవటం వీళ్ళు తమ అదృష్టంగా భావిస్తున్నారు—అంటే అతడు ఇంకెంతగా సంతోషిస్తున్నాడో?

సుందర్రావు బయటికెళ్ళినవాడల్లా మళ్ళా రెండు నిముషాల్లోనే లోపలికి వచ్చాడు. రెండు రకాల వెడ్డింగ్ కార్డ్సు కొట్టించాడటలోయ్. ఒకటి

ఆఫీసర్లకు. రెండోది పనికి వెధవ బింబాగాడు!" అన్నాడు ఉక్రోషంతో.

చిరంజీవి పెళ్ళి దేవుడి పెళ్ళిలా అవుతోంది. అందరగా పెద్దలే.

వెంకట్రావు వచ్చాడు —"సెరగ్గా! చందాలు పోగు చేయాలి!" అంటూ.

"ఇంతకీ పాపం ఈ పిల్ల ఎలా ఉన్నదో?" అన్నాడు సానుభూతిగా సుబ్బారావు.

"తెలీదు కానీ పాపం! మొత్తానికి వీడి పాలిట పడుతోంది!

"కర్కోటపు మనిషా!" అన్నాను.

"అదేం లేదండీ గురుగారూ వాడు మంచి ముండా కొడుకే!"

"మరి పాపం అని జాలి పడటం దేనికి?" అన్నాను చిరాగ్గా.

'ఎడారిలో ప్రయాణికుడికి నయాగాసిప్పు కనబడిందే అనుకోండి గురుగారూ. ఏం చేస్తాడు? ఆహా. . ఏం చేస్తాడగా అంటూ. డీజిల్ ఇంజన్‌లా పరుగెత్తి ఒక్కసారే ఆ నీళ్ళన్నీ తాగేయాలను కుంటాడు. ఆ అమ్మాయిని ఒకచోట కాల్చే సిస్తాడా అని నాకు ఈ వెధవ!"

కట్నం ఎంత ఉంటుందంటావురా!"

పలపతి ఒంటం పాతిక అట!"

"అయ్య బాబోయ్! ఉద్యోగం వగానేప ఇండస్ట్రీ పెట్టేస్తాడేవిటి?" అన్నాడు రామమూర్తి కళ్ళ జోడు పై నుంచి చూస్తూ.

"ఏం వాడికి పార్ టైం లెక్కలేమైనా రాసి పెడదా మనుకుంటున్నావా నువ్వు!" దెబ్బ కొట్టా వన్నట్లుగా నవ్వాడు సుందర్రావు.

"అరేయ్! అవన్నీ పోనీయండ్రా. చందాల బాబు చందాలు!"

"ఏం కొందామంటారు ఇంతకీ!"

"పెళ్ళెప్పుడు అసలు?"

"శుభ లేఖలు కూడా పంపిస్తున్నాడు అంట! ఓ వారం పది రోజుల్లో ఉండవచ్చు!"

"కార్డు కొట్టించేటంతవరకూ కూడా చెప్పి ఏడ్వలేదు చచ్చు వెధవ!"

"అందరూ పెళ్ళీ పెళ్ళీ అని గోల చేస్తుంటే సర్‌ప్రైజ్ చేద్దామని!"

"అంత తెలివే ఉంటే ఇన్నాళ్ళూ ఆగిఉండేవాడా? ఒక లడ్డులాంటి అమ్మాయిని చూసి ఎప్పుడో ఎవ్వరికీ చెప్పకుండా మూడు ముళ్ళూ వేసి ఉండే వాడు!"

"అతడి ఇబ్బందులేమిటో మనకేం తెలుస్తాయి లేండి!" అన్నాను సానుభూతిగా.

"ఇబ్బందులేం ఉండవండీ ఇలాంటి కేసుల్లో. అబ్బాయికి నచ్చితే అమ్మాయికి నచ్చదు. అమ్మాయికి నచ్చితే అబ్బాయికి నచ్చదు. ఇద్దరికీ నచ్చితే చావబోయే ముసలమ్మకో, శుభ్రంగా ఉన్న మేనత్తకో నచ్చదు. ఇక తల్లులూ, తండ్రులూ ఉండనే ఉన్నారు. నూటికి తొంభై తొమ్మిది కేసులు ఇలాగే పోతుంటాయి!"

"అసలు పిల్లపిల్లాడు నై' అంటే మధ్యనే పెద్దవాళ్ళకు నచ్చాల్సిన అవసరమేమున్నదండీ" అన్నాను నోరు తెరిచి.



ఆహా !     ఫోటో— బి. పి. రెడ్డి

"హమ్మయ్య ఏదైతేనేం లేండి గానీ, చివరికి చిరంజీవికి పెళ్ళయిపోతుంది! అన్నాడు సుబ్బారావు. వాడు చాలా కాలానికి ఒక ఇంటి వాడు అవుతున్న సందర్భంలో మనం గట్టి ప్రజెంటేషనే ఏదైనా కొనివ్వాలి. ఏమంటారు!" అన్నాడు.

"ఇంకేం బయల్దేరు లిస్టు పట్టుకుని, నీకు మంచి ఫ్రెండేగా! ఆ బరువు భారమంతా నీదే మరి!"

"ప్రెజర్ కుక్కర్ కొందామా? — పెళ్ళో పెళ్ళో అని ఉడికి వచ్చాడుగదా ఇప్పటిదాకా!"

"బాగానే ఉంటుంది. అంత వసూలవుతుందా మరి?"

"మనిషికి అయిదు—డిపార్టుమెంటులో మూట యాభై మందిమి ఉన్నాం. సగం మందిచ్చినా చాలు!"

"కరక్టే!"

"ఆయనగార్నడగండి ముందు. ఇంట్లో ఇప్పటికే ఒకటి ఉంటే దాన్ని కొనడం దండగా అంత డబ్బు పోసి. లేన్దేదో కొనవచ్చు!"

"నేను కనుక్కుంటానుగా!"

తలుపు దగ్గర చప్పుడయింది.

అందరి కళ్ళూ అటు తిరిగాయి.

అక్కడ చిరంజీవి నిల్చుని ఉన్నాడు.

ఆజానుబాహుడు, అరవిందదళాయదాక్షుడు పద్మ నయనంబులవాడు—అందగాడే. అలాంటి వాడికి పెళ్ళవటం ఇంత ఇబ్బంది అయిందంటే నమ్మశక్యం గాకుండా ఉన్నది.

చేతిలో శుభలేఖల కట్టతో నవ్వుతూ లోపల కాలు పెట్టాడు.

సెక్షనులో ఉన్న జనమంతా ఒక్కసారి లేచి నిలబడి "కంగ్రాచ్యులేషన్స్, కంగ్రాచ్యులేషన్స్!" అంటూ అభినందనల వర్షం కురిపించేశారు.

"థాంక్స్!"

శుభలేఖలు పేరుపేరున ఇచ్చాడు. నాకూ ఇచ్చాడు. ప్రతివాడికీ "తప్పకుండా రావాలి గురుగారూ!" అంటూ చెప్పాడు.

సుందర్రావు పెద్దగా అరుస్తున్నట్లుగా అడిగాడు: "అరేయ్, చిరంజీవిగా! నీ అసలు పేరు కృష్ణమూర్తి ఏమిటిరా?" అన్నాడు టేబిల్ మీసకు ఎక్కి నిల్చుంటూ.

చిరంజీవి ఫక్కున నవ్వాడు. "లేదు గురో! అది మా అన్నయ్య పేరు. వాడిదే పెళ్ళి. రేపు పదహారున. ఇక ఇన్నాళ్ళబట్టీ నాకు ఉన్న ఆ కాస్త అడ్డంకీ తీరిపోయినట్టే! వాడి పెళ్ళికోసరమే నా పెళ్ళి ఆగి పోతోంది. ఇక గ్రీన్ సిగ్నల్ ఇచ్చేసినట్లే నా పెళ్ళయితే పట్టి భోజనానికి పిలుస్తాన్రా వెధవల్లారా! పార్టీరా. . . పార్టీ! మీ ఇష్ట మొచ్చినంత కొట్టెయ్యటమే!" హాయిగా, ఆనందంగా నవ్వుకుంటూ మా పక్క సెక్షన్‌లోకి వెళ్ళిపోయాడు చిరంజీవి! *

## ఆకాశదీపం

ఆకాశంలో
అందరికీ కనబడేటట్లు
ఆకాశదీపం వెలిగించాలని
ఆకాశవీధిలో పయనిస్తున్నాను
పత్తి పునకలు
పక పక నవ్వుతూ
భూమ్మీద వెల్లావెదరుగా
పడిపోయాయి
నా చేతులు వణక
నూనె తొణికి
చిన్న చిన్న కాలువలా
క్రిందపడి
ప్రవహిస్తోంది
నా గమన వేగానికి
ఆగలేక
అగ్గిపుల్ల
ఆరిపోతూర్చుంది
అయినా నేను పైకి పోతున్నాను
ఆకాశంలో
అందరికీ కనబడే
ఆశాదీపం వెలిగిస్తాను
అదే ఆకాశదీపం
అదే కవితా దీపం.

— ఎమ్. శేషాబాయి